విలేఖరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా " శ్రీ ప్రస్థానం దినపత్రికలో " పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, సిటి ఇంచార్జులు, మండల స్థాయి పాత్రికేయులు కావలెను. సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని ప్రజల ముంగిటకు తీసుకెళ్లాలనే ఆసక్తి, అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుంది.

పెరుమాళ్ళ వర ప్రసాద్

సంప్రదించవలసిన నంబర్లు

94916 28386 85220 22029

Land Line No : 08517 224194

RNI Rgd NO : 2020/80757

www.sreeprasthanam.in

# శ్రీ ప్రస్థానం

మన దేశం..మన హక్కు

తెలుగు దినపత్రిక

తెలంగాణ - శ్రీ ప్రస్థానం

Call : 8522022029, 9491628386

కర్నూలు సంపుటి : 03 సంచిక : 335 శనివారం 02-03-2024 పేజీలు :04 వెల:రూ.2.00

## సందేశ్‌ఖాళీపై ఇండియా కూటమి మాట్లాడదేం: ప్రధాని మోదీ



కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌లోని సందేశ్‌ఖాళీలో చేటుచేసుకున్న ఘటనలకు సంబంధించి ప్రధాన మంత్రి నరేంద్రమోదీ సీఎం మమతా బెనర్జీపై విమర్శలు గుప్పించారు. శుక్రవారం బెంగాల్‌లోని ఆరమ్‌బాగ్‌లో ఏర్పాటుచేసిన ఓ కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొని మాట్లాడారు. సందేశ్‌ఖాళీలోని మహిళల బాధల కంటే కొంతమంది ఓట్లు సీఎం మమతకు ముఖ్యమా? అని బెంగాల్ ప్రజలు అడుగుతున్నారని మోదీ అన్నారు. ఈ ఘటనపై ప్రతిపక్షాల 'ఇండియా కూటమి'పై విమర్శలు చేశారు. సందేశ్‌ఖాళీ మహిళల విషయంలో ఇండియా కూటమి మౌనం వహిస్తుందని మండిపడ్డారు. బెంగాల్‌లో టీఎంసీ (మాత, భూమి, ప్రజలు) అనే నినాదాన్ని పలుకుతుంది. అలాంటిది సందేశ్‌ఖాళీ మహిళల విషయంలో టీఎంసీ ఏం చేసింది.? అని మోదీ ప్రశ్నించారు. సందేశ్‌ఖాళీ ఘటనపై దేశం మొత్తం కోపంగా ఉందని తెలిపారు. ఈ వ్యక్తులు చేసే పనులు చేసి సంఘ సంస్కర్త రాజా రామోహన్‌రాయ్ ఆత్మ శోకిస్తుందని మోదీ మండిపడ్డారు. ఇక.. సందేశ్‌ఖాళీ మహిళలపై లైంగిక దాడులు, వారి భూములును లాక్కోవడానికి ప్రయత్నించాడన్న ఆరోపణలు ఉన్న టీఎంసీ నేత షాజహాన్? ఖాన్‌ను పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. అరెస్ట్ అయిన షాజహాన్ ఖాన్‌పై టీఎంసీ.. ఆరేళ్ల పాటు సస్పెన్షన్ విధించింది.

## చెప్పిందే చేస్తాం.. చేయగలిగేదే చెప్తాం

### ఇచ్చిన హామీలను అమలు చేసిచూపుతాం డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క





ఖమ్మం,మార్చి1 : కాంగ్రెస్ ప్రభుత్వంలో చెప్పిందే చేస్తాం.. చేయగలిగేదే చెప్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ముదిగొండ మండల సీతారాంపురం సభలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ... తనను ఈ స్థాయిలో ఉంచింది మధిర నియోజకవర్గ ప్రజలే అని.. సీతారపురం గ్రామస్థులు చల్లగా ఉండాలన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని.. పనుల విషయంలో అధికారులు పర్యవేక్షణ తప్పని సరి అని అన్నారు. ఇందిరమ్మ రాజ్యాంలో ఆరు గ్యారెంటీలు తప్పక అమలు చేసి తీరుతామన్నారు. రాష్ట్రంలో పేదలకు 2 వందల యూనిట్లు విద్యుత్, 5 వందలకే గ్యాస్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కలిపిస్తున్నామన్నారు. పేదల కోసం రూ.10 లక్షలతో ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలుచేయ బోతున్నట్లు తెలిపారు. మధిర నియోజకవర్గ ప్రజల ఓటుకు గౌరం తెచ్చే విధంగా పనిచేస్తామన్నారు. రాష్ట్ర ప్రజల కోసం ప్రభుత్వంలో మంత్రులుగా కంకణ బద్ధులై పనిచేస్తున్నామన్నారు. ఉద్యోగులను గత ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేసిందని... కాంగ్రెస్ ప్రభుత్వం వారిని తిరిగి ఆదుకుంటుందని తెలిపారు. ప్రతి మాట.. ప్రతి వాగ్దానం నెరవేర్చేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. మహిళలను ఆర్థికంగా నిలబెట్టేందుకు రాష్ట్రంలో డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలను అందజేస్తామన్నారు. నిరుద్యోగులు గత ప్రభుత్వంలో ఉద్యోగాలు రాక ఇబ్బందులు పడ్డారన్నారు. రూ.2.75 కోట్ల బడ్జెట్ రాష్ట్ర ప్రజల సమస్యలు పరిష్కరించాలనే ఉదేశ్యంతో ప్రవేశపెట్టిందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన అతికొద్ది రోజుల్లోనే గ్రూప్ 1నోటిఫికేషన్ కూడా విడుదల చేశామన్నారు. రాష్టంలో ప్రతి బిడ్డ చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలనేదే ఈ ప్రభుత్వా లక్ష్యమన్నారు. ఈ రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన ప్రతి మాట.. ప్రతి వాగ్దానం నెరవేర్చేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఎవరిని మోసం చేయాలని ఆలోచన తమకు లేదన్నారు. పదేళ్లు ప్రజలకు భ్రమలు కల్పించి పబ్బం కడుపుకోవాలనే ఆలోచన అంతకన్నా లేదన్నారు. వందేళ్ళ చరిత్ర కలిగిన ఈ పార్టీ మరో వందేళ్లు రాష్ట్రాన్ని, దేశాన్ని పాలన సాగించి ప్రజలకు అండగా నిలుస్తుందని తెలిపారు. ప్రజలను మోసం చేసి పాలన సాగిస్తే రానున్న రోజులు ఇంటికి పంపిస్తారని.. ప్రజలకు అంకితమై పని చేయాలన్నది కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు.

## సిరిసిల్లలో పోటీ చేద్దాం.. రా: కెటిఆర్ కు మంత్రి కోమటిరెడ్డి సవాల్

హైదరాబాద్: కేటీఆర్‌కు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సవాల్ విసిరారు. నేను నల్గొండలో రాజీనామా చేస్తా.. కేటీఆర్ సిరిసిల్లలో రిజైన్ చేయాలి. నేను సిరిసిల్లలో పోటీ చేసి గెలుస్తా. ఇక కారు షెడ్డు మూసుకోవాల్సిందే అంటూ ఆయన వ్యాఖ్యానించారు. శుక్రవారం ఆయన మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. కేటీఆర్ ఓడిపోతే పార్టీ క్లోజ్ చేస్తానంటూ కేసీఆర్ ప్రకటన చేస్తారా?. నేను సిరిసిల్ల లో ఓడిపోతే రాజకీయాల నుంచి తప్పుకుంటా. కేటీఆర్‌కు టెక్నికల్ పరిజ్ఞానం లేదు. ఆయనొక పిల్లగాడు. స్థాయి కేటీఆర్‌ది కాదు. కేటీఆర్‌కు క్యారెక్టర్ లేదు. లక్షల కోట్లు మాత్రమే ఉన్నాయి. నాకు క్యారెక్టర్ ఉంది. నా దగ్గర డబ్బులు లేవ" అంటూ కోమటిరెడ్డి చెప్పుకొచ్చారు. లోక్ సభ పోటీలో మాకు ప్రత్యర్థి బీజేపీనేని, బీఆర్ఎస్ కాదని మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ తెలంగాణ నుంచి పోటీ చేయాలని ప్రతిపాదించాం. నల్గొండ, భువనగిరి నుంచి ఎక్కడైనా పోటీ చేయాలని కోరుతున్నాం. నాలుగు లక్షలకు పైగా మెజారిటి వచ్చే బాధ్యత మేము తీసుకుంటాం. అరవింద్‌ను ప్రజలు మర్చిపోయారు. 2 వేల కోట్లు నాకు ఉన్నాయని అంటే భయం కలిగింది. రాజకీయాల వల్ల ఆస్తులు పోగుట్టుకున్నాం. నాతో పాటు ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆస్తులు కూడా తగ్గాయి. నా పేరు మీద ఎక్కడైనా ఆస్తులు ఉంటే అరవింద్‌కు ఇస్తా. బీఆర్ఎస్ ఎలాగూ లేదు... బీజేపీకి రెండు, మూడు వస్తాయేమో మాకైతే తెలియదు" అని ఉత్తమ్, కోమటిరెడ్డి పేర్కొన్నారు.





## మేడిగడ్డపై బిఆర్ఎస్ తీరు హాస్యాస్పదం: ఉత్తమ్

హైదరాబాద్, మార్చి 1 మేడిగడ్డ ప్రాజెక్టు విషయంలో బాధ్యులందరిపై చట్టపరంగా క్రిమినల్ చర్యలు తీసుకుంటామన్నారు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మా విజ్ఞప్తిపై స్పందించిన ఎన్డిఎస్ఎ.. కొత్త కమిటీ ఏర్పాటును స్వాగతిస్తున్నామన్నారు. బిఆర్ఎస్ నేతలు శుక్రవారం మేడిగడ్డ కుంగిన ప్రాంతాన్ని



సందర్శించేందుకు వెళ్లిన క్రమంలో మంత్రి ఉత్తమ్ స్పందిస్తూ.. మేడిగడ్డ ప్రాజెక్టు విషయంతో బిఆర్ఎస్ నేతల తీరు హాస్యాస్పదంగా ఉందన్నారు. "ప్రాజెక్టుల విషయంతో గత ప్రభుత్వం భారీ తప్పులు చేసింది. కమిషన్ల కోసం రైతుల ప్రయోజనాలను గాలికి వదిలేసింది. ప్రాజెక్టులకు సంబంధించిన కొన్ని రిపోర్టులను ప్రభుత్వం ఇవ్వలేదని ఎన్డీఎస్ఎ చెప్పింది. నెల రోజుల్లో ప్రాథమిక నివేదిక ఎన్ డిఎస్ఎ ఇవ్వనున్నట్లు తెలిపింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులపై సత్వర విచారణ జరగాలి. శనివారం ఢిల్లీలో మేడిగడ్డపై పలువురు నిపుణులు, అధికారులను కలుస్తాం. రెండో మూడు రోజుల్లో విజిలెన్స్ కమిటీ నివేదిక వస్తుంది.

## మేడిగడ్డను కూల్చాలని కాంగ్రెస్ కుట్ర చేస్తోంది..

### కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు..



హైదరాబాద్: కాంగ్రెస్‌కి కౌంటర్‌గా చలో మేడిగడ్డ చేపట్టింది బీఆర్ఎస్. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ నుంచి మేడిగడ్డకు బయల్దేరి వెళ్లింది బీఆర్ఎస్ బృందం. కేటీఆర్, హరీష్‌తోపాటు రెండు వందల మందికి పైగా ముఖ్యనేతలు, ఇరిగేషన్ నిపుణులు ఈ టీమ్‌లో ఉన్నారు. మేడిగడ్డ, అన్నారం బ్యారేజీలను పరిశీలించనున్న బీఆర్ఎస్ బృందం.. అక్కడే పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనుంది. నిజాలను నిగ్గుతేల్చి.. కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టడమే తమ లక్ష్యమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. మేడిగడ్డ పర్యటనకు ముందు కేటీఆర్ తెలంగాణ భవన్ దగ్గర మాట్లాడారు. మేడిగడ్డను కూల్చాలని కాంగ్రెస్ కుట్ర చేస్తోందంటూ పేర్కొన్నారు. రిపేర్లు చేస్తే సరిపోయేదానికి ఇంత రాద్ధాంతం ఎందుకు? వర్షాకాలంలో ప్రాజెక్ట్ కొట్టుకుపోవాలని కాంగ్రెస్ అనుకుంటుందా? అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉంటే వెంటనే రిపేర్లు మొదలుపెట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం బాధ్యత మరచి రాజకీయాలు చేస్తోందని కేటీఆర్ మండిపడ్డారు. వాస్తవాలు చెప్పడానికే మా ఈ చలో మెడిగడ్డ పర్యటన అన్న కేటీఆర్.. రైతు ప్రయోజనం ముఖ్యం కాదు రాజకీయ ప్రయోజనం కాంగ్రెస్ పార్టీకి కావాలంటూ ఫైర్ అయ్యారు. ఇవ్వాల చేస్తున్న మొదటి పర్యటన తర్వాత అన్ని ప్రాజెక్టులు పర్యటిస్తామన్నారు. రిపేర్ చేయడానికి ఇబ్బంది ఏంటని.. భాద్యుల పై చర్యలు తీసుకోవాలని.. రైతులను బలి చేయొద్దంటూ కోరారు.

లోపాలు ఉంటే సరిదిద్దుకోవాలి..

మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అతి గొప్ప లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరం అని పేర్కొన్నారు. 5 వందలు 6 వందలు మీటర్ల లోతునుంచి నీళ్లను లిఫ్ట్ చేసే గొప్ప పథకం అని.. ప్రాజెక్టులు పూర్తి చేసి వలసలు ఆపినట్లు తెలిపారు. 86 పిల్లర్ల లో 3 పిలర్లు కుంగాయని.. దేశ వ్యాప్తంగా ఉన్న ప్రాజెక్టులో కూడా సంకేతిక లోపాలు ఉంటాయి సరిదిద్దుకోవాలంటూ కోరారు. కాళేశ్వరం లో మొత్తం196 స్కీంలు.. ఉన్నాయి మూడు పిలర్లు కుంగితే భూతద్దంలో పెట్టి చూస్తున్నారన్నారు. కల్వకుర్తి ప్రాజెక్టు అసంపూర్తిగా ఉన్నా తామెన్నడు బ్లేమ్ చేయలేదన్నారు. కడియం ప్రాజెక్టు రెండు మార్లు తెగిందని.. అలా అని ఇప్పుడు మెడిగడ్డ కేవలం కుంగింది.. తెగలేదంటూ వివరించారు. రాజకీయాల కోసం రాజకీయ పబ్బం గడపడానికి రైతులను ఫణంగా పెట్టొద్దన్నారు. వచ్చే వర్ష కాలం కల్లా నందిళ్ళ, అన్నారం, ఎల్లంపల్లి, కొండపోచమ్మ, మల్లన్న సాగర్లో నీటిని నింపాలంటూ డిమాండ్ చేశారు.

## బీఆర్ఎస్‌కు మరో షాక్..

### బీజేపీలోకి ఎంపీ బీబీ పాటిల్




ఢిల్లీ: లోక్‌సభ ఎన్నికల వేళ బీఆర్ఎస్‌కు మరో బిగ్ షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన జహీరాబాద్ సిట్టింగ్ ఎంపీ బీబీ పాటిల్ బీఆర్ఎస్‌కు రాజీనామా చేశారు. గురువారం ఆయన ఢిల్లీలో బీజేపీలోకి చేరారు. కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్, పార్టీ ఇన్ ఛార్జ్ తరుణ్ చుగ్, ఎంపీ లక్ష్మణ్ సమక్షంలో చేరారు. జహీరాబాద్ నుంచి బీజేపీ అభ్యర్థిగా పాటిల్ బరిలోకి దిగనున్నారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తూ రాజీనామా లేఖను అధ్యక్షుడు కేసీఆర్‌కు పంపించారు. తనకు పార్టీలో అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలంటూ లేఖలో పేర్కొన్నారు. ఇవాళ సాయంత్రం ఢిల్లీలో ఆయన కాషాయ కండువా కప్పుకున్నారు. కాగా, ఎన్నికల షెడ్యూల్ రాకముందే బీజేపీ లోక్‌సభ అభ్యర్థుల తొలి జాబితా ప్రకటించనుంది. ఇందుకుగాను ఆ పార్టీ అగ్ర నాయకత్వం ఇప్పటికే కసరత్తు పూర్తి చేసింది. తొలిజాబితాలో అభ్యర్థుల పేర్ల ఖరారు కోసం గురువారం సాయంత్రం సమావేశమైన బీజేపీ కేంద్ర ఎన్నికల కమిటీ(సీఈసీ) భేటీ శుక్రవారం తెల్లవారుజామున మూడు గంటల వరకు సాగింది. తొలి విడతలోనే సగం సీట్లకు ఎంపీ అభ్యర్థులను ప్రకటించనున్నట్లు సమాచారం. రెండు మూడు రోజుల్లో ఈ జాబితా విడుదల చేసే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. గత లోక్‌సభ ఎన్నికల్లో తక్కువ మెజారిటీతో గెలిచిన సీట్లు, పార్టీ బలహీనంగా ఉన్న సీట్లలో అభ్యర్థులను తొలుత ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. దీని ద్వారా ఆయా అభ్యర్థులకు ఎన్నికల ప్రచారానికి కనీసం 50 రోజుల సమయం దొరుకుతుందని పార్టీ నాయకత్వం భావిస్తోంది.

## బీజేపీ లోక్‌సభ అభ్యర్థుల తొలి జాబితా రెడీ..!

ఢిల్లీ: ఎన్నికల షెడ్యూల్ రాకముందే బీజేపీ లోక్‌సభ అభ్యర్థుల తొలి జాబితా ప్రకటించనుంది. ఇందుకుగాను ఆ పార్టీ అగ్ర నాయకత్వం ఇప్పటికే కసరత్తు పూర్తి చేసింది. తొలిజాబితాలో అభ్యర్థుల పేర్ల ఖరారు కోసం గురువారం సాయంత్రం సమావేశమైన బీజేపీ కేంద్ర ఎన్నికల కమిటీ(సీఈసీ) భేటీ శుక్రవారం తెల్లవారుజామున మూడు గంటల వరకు సాగింది. ప్రధాని నరేంద్ర మోదీ, పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి కేంద్ర హోం మంత్రి అమిత్ షా, పలువురు ఇతర కేంద్ర మంత్రులు, బీజేపీ పాలిత రాష్ట్రాల సీఎంలు, తెలంగాణ, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ రాజస్థాన్ ఉత్తరాఖండ్ , గుజరాత్, గోవా, చత్తీస్గఢ్ రాష్ట్రాల నేతలతో బీజేపీ సీఈసీ భేటీ అయింది. తొలి విడతలోనే సగం సీట్లకు ఎంపీ అభ్యర్థులను ప్రకటించనున్నట్లు సమాచారం. రెండు మూడు రోజుల్లో ఈ జాబితా విడుదల చేసే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. గత లోక్‌సభ ఎన్నికల్లో తక్కువ మెజారిటీతో గెలిచిన సీట్లు, పార్టీ బలహీనంగా ఉన్న సీట్లలో అభ్యర్థులను తొలుత ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. దీని ద్వారా ఆయా అభ్యర్థులకు ఎన్నికల ప్రచారానికి కనీసం 50 రోజుల సమయం దొరుకుతుందని పార్టీ నాయకత్వం భావిస్తోంది. కాగా, తొలి జాబితాలో తెలంగాణ నుంచి సుమారు 8 మంది అభ్యర్థులు ఖరారైనట్లు సమాచారం. ఖరారైన వారిలో సికింద్రాబాద్–కిషన్‌రెడ్డి, నిజామాబాద్–ధర్మపురి అరవింద్, కరీంనగర్–బండి సంజయ్, చేవెళ్ల– కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, భువనగిరి– బూర నర్సయ్యగౌడ్, హైదరాబాద్– మాధవిలత, మహబూబ్‌నగర్– డీకే అరుణ, నాగర్‌కర్నూల్– భరత్ ప్రసాద్ ఉన్నట్లు తెలుస్తోంది.

## మేడిగడ్డ బరాజ్‌ను పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నేతలు

హైదరాబాద్ : కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బరాజ్ వద్దకు భారీ సంఖ్యలో బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు చేరుకున్నారు. బరాజ్ వద్ద గేట్లను మూసివేసి, బీఆర్ఎస్ నేతలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో బీఆర్ఎస్ నేతలు గేట్లను తోసుకుంటూ ముందుకు వెళ్లారు. మేడిగడ్డలో కుంగిన పియర్‌ను నేతలు పరిశీలించారు. మేడిగడ్డ పరిశీలనకు కేటీఆర్, హరీశ్‌రావు, కడియం శ్రీహరి, ప్రశాంత్ రెడ్డి, దయాకర్ రావు, నిరంజన్ రెడ్డితో పాటు పలువురు నాయకులు వెళ్లారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం బరాజ్‌లపై ప్రభుత్వం చేస్తున్న ఆరోపణల్లో వాస్తవాలను నిగ్గు తేల్చేందుకు బీఆర్ఎస్ సిద్ధమైన సంగతి తెలిసిందే.

శ్రీ ప్రస్థానం

సంపాదకీయం

# దూసుకెళ్తున్న జీడీపీ

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో భారత జీడీపీ వృద్ధి ఊహించిన దానికంటే అత్యధికంగా దూసుకెళ్తోంది. గతేడాది ఇదే సమయంతో పోలిస్తే రెండు రెట్లు పెరగడం విశేషం. అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలో జీడీపీ వృద్ధి 8.4 శాతానికి చేరుకుందని గురువారం జాతీయ గణాంకాల కార్యాలయం(ఎన్ఎస్ఓ) వెల్లడించింది. ఇది గతేడాది ఇదే త్రైమాసికంలో నమోదైన 4.3 శాతం కంటే చాలా ఎక్కువ. అంతేకాకుండా భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్బీఐ) అంచనా వేసిన 6.5 శాతం కంటే అధికం. ఇదే సమయంలో మొదటి, రెండో త్రైమాసికలకు సంబంధించిన గణాంకాలను కూడా ఎన్ఎస్ఓ సవరించింది. ఇంతకుముందు మొదటి త్రైమాసికంలో జీడీపీ వృద్ధి రేటు 7.8 శాతంగా ఉండగా 8.2 శాతానికి సవరించింది. అలాగే రెండో త్రైమాసికానికి వృద్ధి రేటును 7.6 శాతం నుంచి 8.1 శాతానికి పెంచింది2023-24 పూర్తి ఆర్థిక సంవత్సరానికి కూడా ఎన్ఎస్ఓ వృద్ధి అంచనాను 7 శాతం నుండి 7.6 శాతానికి సవరించింది. తయారీ రంగం నెమ్మదించడం, బలహీనమైన వినియోగం కారణంగా అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలో వృద్ధి మందగిస్తుందని పలువురు ఆర్థికవేత్తలు రాయిటర్స్ పోల్‌లో భావించారు. అయితే, అందుకు భిన్నంగా వృద్ధి రేటు పుంజుకోవడం గమనార్హం. సమీక్షించిన కాలంలో తయారీ రంగం 11.6 శాతం, నిర్మాణ రంగం 10.7 శాతం, వ్యవసాయ రంగం 3.8 శాతం వృద్ధి చెందాయి. మైనింగ్ రంగ వృద్ధి 7.5 శాతం, విద్యుత్, ఇతర యుటిలిటీల వృద్ధి 9 శాతంతో జీడీపీ పెరుగుదలకు దోహదపడ్డాయి. ప్రధాన రంగాల్లో వృద్ధి పెరగడమే జీడీపీ పుంజుకునేందుకు ప్రధాన కారణమని ప్రభుత్వం తెలిపింది. మరోవైపు, భారత ఎనిమిది కీలక రంగాల వృద్ధి రేటు వార్షిక ప్రాతిపదికన జనవరి నెలకు సంబంధించి 15 నెలల కనిష్టంతో 3.6 శాతంగా నమోదైందని వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ గురువారం వెల్లడించింది. అంతకుముందు డిసెంబర్‌లో ఇది 4.9 శాతం పెరిగింది. ప్రధానంగా బొగ్గు, ఉక్కు, సిమెంట్, సహజ వాయువు, విద్యుత్, ముడి చమురు రంగాల్లో ఉత్పత్తి సానుకూలంగా నమోదైంది. వృద్ధి రేటు వేగంగా పెరగడానికి కారణం స్పష్టంగా బేస్ ప్రభావం. అటువంటి పరిస్థితిలో, దీనిలో స్పష్టత కోసం మనం త్రైమాసిక ప్రాతిపదికన ఉఆఖ ని చూడవలసి ఉంటుందని నిపుణులు అంటున్నారు. ఇది త్రైమాసిక ప్రాతిపదికన మెరుగుపడటం మంచి విషయం అని వారు చెబుతున్నారు. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో మొత్తం ఉఎం రూ. 30.1 లక్షల కోట్లుగా ఉంది. గత ఆర్థిక సంవత్సరం కంటే ఇది 18.8% పెరుగుదల. కానీ రెండు ఆర్థిక సంవత్సరాల కంటే 22.4% తక్కువ. ఉఎం ఆర్థిక వ్యవస్థ యొక్క మొత్తం ఉత్పత్తి .. ఆదాయాన్ని చూపుతుంది. ఇన్‌పుట్ ఖర్చు?ముడి పదార్థాల ధరను పరిగణనలోకి తీసుకున్న తర్వాత ఇచ్చిన వ్యవధిలో ఎన్ని రూపాయల విలువైన వస్తువులు.. సేవలు ఉత్పత్తి జరిగిందో ఇది తెలియజేస్తుంది. వృద్ధి గణాంకాలు అద్భుతంగా కనిపిస్తున్నప్పటికీ అవి కొంతమంది ఆర్థిక నిపుణులను నిరాశపరిచాయి. కొటక్ మహీంద్రా బ్యాంక్ సీనియర్ ఎకనామిస్ట్ ఉపాసన భరద్వాజ్ తన అంచనా 21.7%కంటే తక్కువగా ఉందని చెప్పారు. అయితే, ఆఖా బ్యాంక్, సింగపూర్ ఆధారిత ఆర్థికవేత్త రాధికారావు వంటి నిపుణులు సంతృప్తి వ్యక్తం చేశారు. తన అంచనా ప్రకారం వృద్ధి రేటు ఉందని ఆయన అన్నారు. కోటక్ బ్యాంక్ భరద్వాజ్ జూలై నుండి ఆర్థిక కార్యకలాపాలు మెరుగుపడటం ప్రారంభించాయని, ఇప్పుడు అది వేగం పుంజుకుందని చెప్పారు. టీకాలు వేసుకుంటే ఆర్థిక కార్యకలాపాలు మరింత వేగవంతం కాగలవని ఆయన అభిప్రాయపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది రాష్ట్రాలు లోటు తీర్చేందుకు రూ 1.5 లక్షల కోట్లు ఋణం ఉంటుంది అని చెప్పింది. అంటే ఆదాయ సేకరణ వ్యయం కంటే తక్కువగా ఉండవచ్చు, కాబట్టి ఒక నెలలో లక్ష రూపాయల కంటే ఎక్కువ సేకరణ జరిగిందని చెబితే, అది మంచి విషయం. అప్పుడు నిరుత్సాహపడాల్సిన అవసరం లేదు. అటువంటి పరిస్థితిలో, అత్యుత్తమ డేటా ఆర్థిక రంగం నుండి వస్తుంది. ఇది మరింత విశ్వసనీయమైనది. కంపెనీలు ఎక్కువ ఉత్పత్తి చేస్తున్నాయో లేదో బ్యాంక్ రుణాలు సూచిస్తాయి. అయితే, వర్కింగ్ క్యాపిటల్ కోసం తీసుకున్న బ్యాంక్ రుణాలు వార్షిక వృద్ధిని చూపలేవు. డెట్ మార్కెట్ సంభావ్య పెట్టుబడుల గురించి చెబుతుంది. కానీ, ప్రస్తుతానికి ఈ ఫ్రంట్‌లో కూడా ఏమీ మంచిది కాదు. జీడీపీ అంచనాల్ని మించి నమోదవగా.. ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశ సామర్థ్యానికి జీడీపీ గణాంకాలు నిదర్శనం అని ట్విట్టర్ (ఛీ) వేదికగా పోస్ట్ చేశారు.

# ప్రజాభిమానాన్ని చూరగొన్న నేత స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు



-పదవికి వన్నెతెచ్చిన గొప్ప నాయకుడు
-నేడు ఆయన జయంతి
-శ్రీపాద జయంతిని అధికారికంగా చేపట్టాలని ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం

ప్రజాభిమానాన్ని చూరగొన్న మహానేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాదరావు కరీంనగర్ ఉమ్మడి జిల్లాకు చెందిన ప్రముఖ రాజకీయ నాయకుడు. ఈయన మార్చి 2, 1935న అప్పటి కరీంనగర్ జిల్లా ధన్వాడ గ్రామంలో (ప్రస్తుతం భూపాలపల్లి జిల్లా) జన్మించారు. న్యాయవిద్య అభ్యసించిన శ్రీపాదరావు ప్రారంభంలో పంచాయతి కార్యాలయంలో క్రిందిస్థాయి ఉద్యోగిగా జీవనం ఆరంభించి, రాజకీయాలలో ప్రవేశించి సర్పంచిగా, సమితి అధ్యక్షుడిగా, భూ తనఖా బ్యాంకు చైర్మెన్‌గా, మూడుసార్లు మంథని శాసనసభ్యుడిగా, శాసనసభ స్పీకరుగా అంచెలంచెలుగా ఎదిగారు. 1935 సంవత్సరమలో మార్చి 2 న కాటారం మండల ధన్వాడ గ్రామానికి చెందినా మౌళి పటేల్ రాధాకిష్టయ్య, కమలా బాయి దంపతులకు జన్మించాడు. అమ్మమ్మ వారు నివాసముండే నాగపూర్ లో పుట్టిన అయన ప్రాధమికవిద్య ధన్వాడ గ్రామంలో చేసి, ఎస్ ఎస్ సి వరకు మంథనిలోని బావ సువర్ణ చంటయ్య ఇంట్లో ఉండి పూర్తిచేశాడు. ఇంటర్, డిగ్రీ హైదరాబాద్ లో చేసిన తరువాత ఆదిలాబాద్ జిల్లాలో పంచాయతి ఇన్స్పెక్టర్ గా ఉద్యోగం కొన్ని రోజులు చేశారు. ఆ తరువాత నాగపూర్ లో న్యాయవాదిగా ప్రజలకు సేవ చేయాలనే తలంపుతో ఎల్. ఎల్. బి. పూర్తి చేసి ప్రాక్టీసు పెట్టారు. తండ్రి మరణాంతరం స్వంత ఊరికి వచ్చిన శ్రీపాద వ్యవసాయమే వృత్తిగా చేసుకొని, గ్రామంలోనే ఉన్నాడు. కొన్ని రోజుల తరువాత స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామం నుండి సర్పంచ్ గా పోటీ చేయాలని ప్రజలు ఒత్తిడిచేశారు. నాయకత్వ లక్షణాలు పుణికి పుచ్చుకున్న శ్రీపాద రాజకీయాల్లోకి అడుగిడాలని స్నేహితులు, హితులు ప్రోత్సాహించారు. ఆ దిశగా అడుగులు వేస్తూ పోటి చేసి మొదటిసారి సర్పంచ్ గా ఎన్నుకోబడ్డారు. వరుసగా మరో మారు ఆయనకే ప్రజలు మద్దతు పలకడంతో రెండవ సారి ఎన్నికయ్యారు. మహాదేవపూర్ సమితి అధ్యక్షునిగా ఎన్నికైన తరువాత ఎల్ ఎం బి ఛైర్మన్ పదవికి మంథని నుండి గెలిచాడు. ఆయన రాజకీయ ఎదుగుదలకు ఎల్ ఎం బి బ్యాంకు ఛైర్మన్ ఎన్నిక ఎంతో సహకరించింది. దీంతో పూర్తిగా నియోజకవర్గానికే ఆయన సుపరిచితమైనాడు. పదవివస్తే ముఖంచాటు చేసుకునే నాయకులకు భిన్నంగా అయన ప్రజల మధ్యనే ఉంటూ, వారి కష్ట, నష్టాలలో పాలు పంచుకొని ప్రజానాయకునిగా ఎదిగాడు. 1984 ఎన్నికల్లో ఆయనకు కాంగ్రెస్ పార్టీ నుండి ఏమ్మేల్లెగా పోటి చేసే అవకాశం లభించింది. అప్పుడే పురుడు పోసుకున్న తెలుగు దేశం పార్టీ ప్రభావం, ఎన్టిఆర్ ప్రభంజనం ముందు శ్రీపాదరావు విజయం సాదించగలుగుతాడా అనే అంశం పై స్వపార్టీ, విపక్షాలలో చర్చ జరిగింది. తెలుగుదేశం, సంజయ్ విచార మంచ్ మధ్య ఎన్నికల ఒప్పందం కారణంగా మంథని శాసనసభ నియోజకవర్గం నుండి పోటిగా విచార మంచ్ నుండి చంద్రుపట్ల రాజి రెడ్డి దిగారు. వీరిద్దరి మధ్య గట్టి పోటి నెలకొనగా చివరకు శ్రీపాదరావు విజయం సాధించారు. ఆ తరువాత జరిగిన ఎన్నికల్లో మూడు సార్లు శాసన సభ్యులుగాఎన్నికైన ఆయనకు శాసనసభ స్పీకర్ గా అన్ని పార్టీల మద్దతుతో పదవి నదిష్టించారు. ఆ పదివికి వన్నె తెచ్చారని ఎంతోమంది ప్రముఖులు, రాజకీయా విశ్లేసకులతో ప్రశంశలు పొందారు. ఒకవైపు స్పీకర్ పదవి బాధ్యతతో నిర్వహిస్తునే మరోవైపు తన స్వంత నియోజకవర్గ ప్రజలను మాత్రం మరిచిపోకుండా, మరింత దగ్గరయ్యారు. విమర్శలకు వెరవకుండా, పొగడ్తలను లెక్క చేయకుండా, అభివ్రుదిపై దృష్టి సారిస్తూ ముందుకు కదిలారు. 1994 ఎన్నికల ముందు నక్సల్స్, పోలీసుల మధ్య జరిగిన ప్రత్యేక్ష పోరు తీవ్రంగా ప్రభావం చూపింది. తీవ్రఉద్రిక్త పరిస్థితుల్లో ఎన్నికలు ముగిశాయి. ఈ ఎన్నికల్లో శ్రీపాదరావు పరాజయం పాలయ్యాడు. అయిన ఓటమి పాలయిన ప్రజలకు మాత్రం దూరం కాలేదు. వారి మధ్య లోనే ఉంటూ వారికి తన శక్తి మేరకు సేవ చేస్తూనే ఉంటూ వచ్చాడు. పాలకపక్షం, ప్రాతినిధ్యం వహిస్తున్న అప్పటి శాసన సభ్యులు రామ్ రెడ్డి పై కనీసం పల్లెత్తు మాట, విమర్శ కూడా చేయకుండా హుందాగా వ్యవహరించి, తన ప్రజాభిమాన్ని మరింత చూరగొన్నారు. ప్రజల మధ్య ఉంటూ వారి బాగోగులను పట్టించుకునే పరిస్థితుల్లోనే ఆయనను మృత్యువు నక్సల్స్ రూపంలో కబలించింది. 1999 ఏప్రిల్ 13 న మహాదేవపూర్ మండలం అన్నారంకు తన అనుచర వర్గంతో వెళ్లివస్తున్న క్రమంలో మార్గ మధ్యంలోని అడవుల్లో ఆయన వాహనాన్ని నక్సల్స్ ఆపివేసి, ఆయనతో మాట్లాడాలని చెప్పి లోపలి తీసుకెళ్ళి కరుకు తుపాకి తూటాలతో విగత జీవున్ని చేశారు. ఈ సంఘటన రాష్ట్రాన్ని కుదిపివేసింది. ఎన్నడు అపకారాన్ని తలపెట్టని నాయకుణ్ణి నిష్కారణంగా హతమార్చిన నక్సల్స్ పై విమర్శలు గుప్పు మన్నాయి. రాజకీయంగా అనిశ్చిత పరిస్థితి నెలకొంది. ప్రజల కోసం తుపాకులు పట్టినట్లు చెప్పుకొనే నక్సల్స్ ఇలాంటి దుశ్చర్యకు పాల్పడడం ప్రతి ఒక్కరు ప్రత్యేక్షంగా విమర్శించారు. అప్పటి రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు సైతం హుటాహుటిన మర్చురీలో ఉన్న మృత దేహాన్ని చూసేందుకు తరలివచ్చారు. నక్సల్స్ కు వెతిరేఖంగా నినాదాలు చేస్తూ, కన్నీటి పర్యంతమై అయన అంత్య క్రియల్లో పాల్గొన్నారు. అయన మరణించిన ఇప్పటికి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడు. అజాత శత్రువుగా పేరొందిన శ్రీపాదరావును బుచ్చి పంతులు అని పిలిచేవారు. ఆయన మరణానంతరం వారసుడిగా రాజకీయాల్లోకి వచ్చిన దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంథని నుండి ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ప్రస్తుతం ఆయన ఐటి, పరిశ్రమల శాఖల మంత్రిగా వ్యవహరిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్యాబినెట్లో కీలక భూమిక పోషిస్తున్నారు. తాజాగా తెలంగాణ ప్రభుత్వం శ్రీపాదరావు జయంతిని అధికారికంగా చేపట్టాలని ఉత్తర్వులు జారీ చేయడంతో అరుదైన గుర్తింపునిచ్చినట్టయింది.

# ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ కాళేశ్వరం

కుంగిన పిల్లర్లను సరిచేయడమే సాంకేతికత
నీటిని ఉపయోగించుకకుండా విమర్శలు సరికాదు
మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి వెల్లడి
మేడిగడ్డకు బయలుదేరిన బిఆర్ఎస్ బృందం





హైదరాబాద్,మార్చి1: ప్రపంచంలోనే అతి గొప్ప లిఫ్ట ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరం అని మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. 5 వందలు 6 వందలు మీటర్ల లోతునుంచి నీళ్లను లిఫ్ట్ చేసే గొప్ప పథకం అని.. ప్రాజెక్టులు పూర్తి చేసి వలసలు ఆపినట్లు తెలిపారు. 86 పిల్లర్లలో 3 పిల్లర్లు కుంగాయని.. దేశ వ్యాప్తంగా ఉన్న ప్రాజెక్టులో కూడా సంకేతిక లోపాలు ఉంటాయి సరిదిద్దుకోవాలంటూ కోరారు. కాంగ్రెస్‌కి కౌంటర్‌గా చలో మేడిగడ్డ చేపట్టింది బీఆర్ఎస్. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ నుంచి మేడిగడ్డకు బయల్దేరి వెళ్లింది బీఆర్ఎస్ బృందం. కేటీఆర్, హరీష్‌తోపాటు రెండు వందల మందికి పైగా ముఖ్యనేతలు, ఇరిగేషన్ నిపుణులు ఈ టీమ్‌లో ఉన్నారు. మేడిగడ్డ, అన్నారం బ్యారేజీలను పరిశీలించనున్న బీఆర్ఎస్ బృందం.. అక్కడే పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనుంది. ఈ సందర్భంగా పోచారం మాట్లాడుతూ..కాళేశ్వరంలో మొత్తం196 స్కీంలు.. ఉన్నాయి మూడు పిలర్లు కుంగితే భూతద్దంలో పెట్టి చూస్తున్నారన్నారు. కల్వకుర్తి ప్రాజెక్టు అసంపూర్తిగా ఉన్నా తామెన్నడు బ్లేమ్ చేయలేదన్నారు. కడియం ప్రాజెక్టు రెండు మార్లు తెగిందని.. అలా అని ఇప్పుడు మేడిగడ్డ కేవలం కుంగింది.. తెగలేదంటూ వివరించారు. రాజకీయాల కోసం రాజకీయ పబ్బం గడపడానికి రైతులను ఫణంగా పెట్టొద్దన్నారు. వచ్చే వర్ష కాలం కల్లా సుందిళ్ళ, అన్నారం, ఎల్లంపల్లి, కొండపోచమ్మ, మల్లన్న సాగర్లో నీటిని నింపాలంటూ డిమాండ్ చేశారు. గతం లో 40 ఏండ్లు అయినా ఒక్కో దగ్గర ప్రాజెక్టులు పూర్తి కాలేదు.. కానీ తాము కాళేశ్వరం మూడు ఏండ్లలో పూర్తి చేసినట్లు తెలిపారు. రైతు బంధు గతి లేదు ఇప్పటికి మూడు సార్లు పెండింగ్ లో పెట్టారంటూ కాంగ్రెస్ పై ÷ర్ అయ్యారు. నిజాలను నిగ్గుతేల్చి.. కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టడమే తమ లక్ష్యమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. మేడిగడ్డ పర్యటనకు ముందు కేటీఆర్ తెలంగాణ భవన్ దగ్గర మాట్లాడారు. మేడిగడ్డను కూల్చాలని కాంగ్రెస్ కుట్ర చేస్తోందంటూ పేర్కొన్నారు. రిపేర్లు చేస్తే సరిపోయేదానికి ఇంత రాద్ధాంతం ఎందుకు? వర్షాకాలంలో ప్రాజెక్ట్ కొట్టుకుపోవాలని కాంగ్రెస్ అనుకుంటుందా? అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉంటే వెంటనే రిపేర్లు మొదలుపెట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం బాధ్యత మరచి రాజకీయాలు చేస్తోందని కేటీఆర్ మండిపడ్డారు. వాస్తవాలు చెప్పడానికే మా ఈ చలో మెడిగడ్డ పర్యటన అన్న కేటీఆర్.. రైతు ప్రయోజనం ముఖ్యం కాదు రాజకీయ ప్రయోజనం కాంగ్రెస్ పార్టీకి కావాలంట్యూ ÷ర్ అయ్యారు. ఇవ్వాల చేస్తున్న మొదటి పర్యటన తర్వాత అన్ని ప్రాజెక్టు లు పర్యటిస్తామన్నారు. రిపేర్ చేయడానికి ఇబ్బంది ఏంటని.. భాద్యుల పై చర్యలు తీసుకోవాలని.. రైతులను బలి చేయొద్దంటూ కోరారు.

# కాంగ్రెస్ సర్కార్‌కు చిప్పచేతికిచ్చిన బిఆర్ఎస్

## కాళేశ్వరంపై విమర్శలే తప్ప చర్యలేవీ

## మాజీ ఎంపి, బిజెపి నేత కొండా విశ్వేశ్వర్ రెడ్డి

హైదరాబాద్,మార్చి1 :కొత్త ప్రభుత్వం చేతిలో బీఆర్ఎస్ సర్కార్ చిప్ప పెట్టిపోయిందని, బీజేపీ నేత కొండా విశ్వేశ్వరరెడ్డి అన్నారు. ఎఫ్ఆర్బీఎం పరిధి మించిపోయినా కొత్తగా అప్పు తీసుకునేందుకు మోదీ అవకాశం ఇచ్చారని అన్నారు. రాష్ట్రం ఆర్థికంగా నడుస్తోందంటే కారణం ప్రధానేనని, పార్లమెంట్ ఎన్నికల్లో మోదీకి ఓటేయాలని మేము గర్వంగా అడుగుతామన్నారు. కాళేశ్వరంపై చర్చ చేస్తున్నారు.. కానీ చర్యలు తీసుకోవడం లేదని, కాళేశ్వరం మొత్తం వదిలేసి కేవలం మేడిగడ్డను పట్టుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్‌ను కాపాడుతోందని, బీఆర్ఎస్‌తో బీజేపీ పొత్తులు ఉండవని.. మేము ఎవరితోనూ పొత్తు పెట్టుకోమని కొండా విశ్వేశ్వరరెడ్డి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ.. గ్రామీణ అభివృద్ధి కూడా మోదీ వల్లనే జరుగుతోందని, రూ. 9 వేల కోట్ల అప్పు ఇవ్వలేకపోతే రాష్ట్రం చీకట్లోకి వెళ్ళేదని కొండా విశ్వేశ్వరరెడ్డి అన్నారు.

కాంగ్రెస్ వాళ్ళు రాహుల్ గాంధీకి ఓటేయాలని అడగలేరని, తెలంగాణలో బీజేపీకి ఎక్కువ సీట్లు ఇస్తే నిధులు తెచ్చుకునే అవకాశం ఉంటుందన్నారు. బీజేపీ ఎమ్మెల్యేలు సీఎం రేవంత్ రెడ్డి ని కలిస్తే కాంగ్రెస్‌లో చేరతున్నారని దుష్ప్రచారం చేశారని, సీఎం, మంత్రులు మోదీని కలిసినందున.. వారు కూడా బీజేపీలో చేరతారా? అని ప్రశ్నించారు. చేవెళ్లలో బీజేపీ 2 లక్షల మెజారిటీ ఓట్లతో గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర కాంగ్రెస్ నేతల మాటలను ఆ పార్టీ అధిష్టానం వినడం లేదని, కేసీఆర్‌పై చర్యలు తీసుకోవాలని అంటున్నా.. కాంగ్రెస్ జాతీయ నాయకత్వం ఒప్పుకోవడం లేదన్నారు. తనకు చేవెళ్ళ టికెట్ వచ్చినా.. రాకపోయినా పార్టీ కోసం పనిచేస్తానని.. టికెట్ ఇస్తామని తనకు కూడా ఎవరూ ఎలాంటి గ్యారెంటీ ఇవ్వలేదని కొండా విశ్వేశ్వరరెడ్డి పేర్కొన్నారు. 65 శాతం మంది ముస్లింలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ పథకాలతో లబ్ది చేకూరుతుందని విశ్వేశ్వరరెడ్డి వ్యాఖ్యానించారు.

# సమీపిస్తున్న టెన్త్ పరీక్షల గడువు

## సన్నద్ధంగా ఉన్నామంటున్న అధికారులు

నిజామాబాద్,మార్చి1 :ప్రత్యేక శ్రద్ధపెడితే తప్ప ఈ యేడాది పది గండం విద్యార్థులు గట్టెక్కడం కష్టమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. విద్యార్థులను అన్ని విధాలుగా సిద్ధం చేస్తున్నామని డీఈవో అన్నారు. జిల్లాలో పదో తరగతి వార్షిక పరీక్షల కోసం విద్యార్థులను అన్ని విధాలుగా సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. అయితే కొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉంది. ఎక్కడైతే ఉపాధ్యాయులు లేరో అక్కడికి ఇతర పాఠశాలల నుంచి ఉపాధ్యాయులను కేటాయిస్తున్నాం. విద్యా వలంటీర్ల నియామకం విషయంలో ప్రభుత్వ ఆదేశాల కోసం చూస్తున్నామని అన్నారు. పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులంతా ఉత్తీర్ణులయ్యేలా కసరత్తు చేస్తున్నామన్నారు. పదో తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థుల ఉత్తీర్ణత శాతంపై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉపాధ్యాయుల కొరతతో విద్యార్థుల చదువులు వెనకబడ్డాయి. గతంలో కరోనా కారణంగా పదో తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలు నిర్వహించకుండానే పాస్ చేశారు. అయితే ఈ విద్యాసంవత్సరం మాత్రం పదో తరగతి వార్షిక పరీక్షలు నిర్వహించేందుకు ప్రభుత్వం షెడ్యూల్ విడుదల చేసింది. ఈ నేపథ్యంలో జిల్లాలో పదో తరగతి విద్యార్థులు మాత్రం ఇంకా సిలబస్ పూర్తికాకపోవడం, పరీక్షలకు ఇంకా రెండు నెలల గడువే ఉండడంతో ఏవిధంగా పాస్ అవుతామోనన్న ఆందోళన చెందుతున్నారు. దసరా సెలవులు, ముందస్తు సంక్రాంతి సెలవులతో చదువులు అంతంతమాత్రంగానే జరిగాయి. ఇటీవల ఉపాధ్యాయుల బదిలీల నేపథ్యంలో వార్షిక పరీక్షల షెడ్యూల్ సమీపిస్తున్న వేళ ఫలితాలు ఏవిధంగా వస్తాయోనన్న ఆందోళనలో విద్యార్థులు, తల్లిదండ్రులు ఉన్నారు. కరోనా కారణంగా జూన్ 1న మొదలుకావాల్సిన విద్యాసంవత్సరం ఆన్‌లైన్ బోధనకు పరిమితైంది. ఉపాధ్యాయులు బదిలీలతో బిజీగా ఉండడంతో బోధన అంత సవ్యంగా జరగలేదు. బదిలీలు, ముందస్తు సంక్రాంతి సెలవులతో దాదాపు నెలపాటు విద్యార్థులు విద్యాబోధనకు దూరంగా ఉండగా జనవరిలోనే పూర్తి కావాల్సిన సిలబస్ ఇంకా పూర్తికాలేదు. 70 శా తం కూడా సిలబస్ పూర్తికాక విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. వార్షిక పరీక్షల గడువు సమీపిస్తున్న వేళ అటు విద్యాశాఖ, ఇటు జిల్లా యంత్రాంగం పదో తరగతివిద్యార్థుల విషయంలో ఎలా ముందుకు వెళతారన్న ఆందోళన నెలకొంది.


# బిఆర్ఎస్ వ్యూహాత్మక విమర్శలు

## తెలంగాణకు బిజెపి చేసిందేమీ లేదన్న వాదన

హైదరాబాద్,మార్చి1: బిజెపి,కాంగ్రెస్‌ల విషయంలో అధికార బిఆర్ఎస్ దూకుడుగా ముందుకు సాగుతోంది. ఈ రెండు పార్టీలను పార్లమెంట్ ఎన్నికల్లో తక్కువ చేసి గెలవాలన్న లక్ష్యంతో సాగుతోంది. పోయిన ఇమేజ్ కాపాడుకోవాలంటే పార్లమెంటులో సీట్లు గెలవాలి. తఇటీవల అవకాశం దొరికితే ఈ రెండు పార్టీలపై విరుచుకు పడుతోంది. అందుకే వాటిని లక్ష్యంగా చేసుకుని మాటల తూటాలు పేల్చుతోంది. కేంద్రం తెలంగాణకు ఏం చేయలేదన్న విమర్శలకు పదను పెట్టింది. 15 లక్షల నగదు.. ఉద్యోగాల భర్తీ ఏమైందని టీఆర్ఎస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. పనిలో పనిగా ఉద్యోగాల భర్తీపైనే ఎక్కువ ఫోకస్ పెట్టిన గులాబీ దళం బిజెపికి సవాల్ విసురుతోంది. విమర్శలకంటే తమహయాంలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రచారం చేస్తున్నారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేసిందీ వివరిస్తున్నారు. అలాగే బీజేపీని లక్ష్యంగా చేసుకుని వేడి పెంచుతున్నారు. విభజన చట్టంలో ప్రస్తావించిన హామీల అమలుపై ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. వీరందరికీ ఒకటే సమాధానంగా అభివృద్ధి మంత్రాన్ని వల్లె వేస్తున్నారు బిఆర్ఎస్ నేతలు. కేంద్రంలో రాబోయేది సంకీర్ణ యుగమేనని అందులో బిఆర్ఎస్ పాత్ర గొప్పగా ఉండబోతుందని ఆ పార్టీ నేతలు మరోమారు ఇప్పుడు చెబుతున్నారు. కేంద్రంలో రానున్నది సంకీర్ణ ప్రభుత్వమేనన్నారు. బిఆర్ఎస్ దేశంలో కేంద్రంలో కీలక భూమిక పోషిస్తామంటున్నారు. ప్రపంచ వ్యాప్తంగా సంకీర్ణ ప్రభుత్వాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. గత 25 ఏళ్లుగా కాంగ్రెస్‌కు కేంద్రంలో మెజార్టీ లేదన్నారు. రాబోయే రోజుల్లో సీఎం కేసీఆర్ ఢిల్లీలో చక్రం తిప్పబోతున్నట్లు పార్లమెంట్ ఎన్నికల వేళ పేర్కొన్నారు.



## బజరంగీ భాయిజాన్ కథను తిరస్కరించిన రాజమౌళి



బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్ నటించిన సూపర్‌హిట్ చిత్రం 'బజరంగీ భాయిజాన్' భారీ విజయాన్ని నమోదు చేసుకున్న సంతగతి తెలిసిందే. కబీర్ ఖాన్ దర్శకత్వంలో 2015లో విడుదలై బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను రాబట్టింది. పాకిస్తాన్‌కు చెందిన ఓ మూగ, చెవిటి చిన్నారిని.. తన స్వదేశానికి చేర్చడానికి భారతదేశానికి చెందిన యువకుడు చేసే సాహస యాత్రే ఈ సినిమా. ఈ చిత్రాన్ని టాలీవుడ్ ప్రముఖ దర్శకుడు రాజమౌళి తిరస్కరించడానికి గల కారణాన్ని సినీ రచయిత, రాజమౌళి తండ్రి విజయేంద్రప్రసాద్ తెలిపారు. 'నేను బజరంగీ భాయిజాన్ స్క్రిప్ట్ మొదట రాజమౌళికే వివరించాను. స్టోరీ వింటూ అతను కన్నీళ్లు పెట్టుకున్నాడు. ఈ కథను నువ్వు తెరకెక్కిస్తావా? లేదా వేరే ఎవరికైనా దీనిని ఇచ్చేయనా? అని అడిగాను. మౌళి దానిని మరొకరికి ఇవ్వమని చెప్పాడు. సినిమా విడుదలైన తర్వాత తను నా దగ్గరకి వచ్చి 'మీరు సరైన సమయంలో నన్ను అడిగివుంటే నేనే చేసేవాణ్ణి. బాహుబలి ÷-లక్లైమాక్స్ షూటింగ్ ఒత్తిడిలో ఉ న్నప్పుడు వచ్చి అడిగారు. దాంతో నేను చేయలేనని చెప్పాను. అదే మీరు ఓ పది రోజులు ముందుగాని, తర్వాతగాని అడిగి ఉంటే చేస్తాననే చెప్పేవాడిని' అన్నాడు. రాజమౌళి సల్మాన్‌ఖాన్‌తో సినిమా చేస్తాడా అన్నది చెప్పలేము. కానీ మంచి స్క్రిప్ట్ ఉంటే అతను ఏం చేస్తాడో చూడటం ఓ అద్భుతమే అని విజయేంద్రప్రసాద్ వెల్లడించారు. బజరంగీ భాయిజాన్ విడుదలై తొమ్మిది సంవత్సరాలు అవుతుంది. ఇటీవల ఈ సినిమాకు సీక్వెల్ ఉంటుందని వస్తున్న వార్తలపై ఆయన స్పందించారు.' కథ మొదటి భాగం నుంచి మరో 8 సంవత్సరాల గతంతో ముడిపడి ఉంటుంది. బజరంగీ భాయిజాన్ వంటి మంచి హిట్ ఇస్తుందని ఆశిస్తున్నాను' అన్నారు విజయేంద్రప్రసాద్.







## దృశ్యం రీమేక్‌కు హాలీవుడ్ సంస్థ అంగీకారం



మలయాళ, తెలుగు, హిందీ భాషల్లో ఘనవిజయం సాధించిన చిత్రం 'దృశ్యం' ఇప్పటికే పలు రికార్డులను సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ చిత్రం రీమేక్‌లలో మరో ఘనత సాధించింది. ఏకంగా హాలీవుడ్ నిర్మాణ సంస్థ ఈ చిత్రాన్ని ఇంగ్లిష్, స్పానిష్‌లలో రీమేక్ చేయనున్నట్లు ప్రకటించింది. దీంతో హాలీవుడ్‌లో రీమేక్ కానున్న మొదటి భారతీయ చిత్రంగా 'దృశ్యం' నిలిచింది. తొలుత మలయాళంలో రూపొందిన ఈ సినిమా అదే పేరుతో తెలుగు, హిందీలో, 'దృశ్య' పేరుతో కన్నడలో, 'పాపనాశం' పేరుతో తమిళ్‌లో తెరకెక్కి సత్తా చాటింది. దానికి సీక్వెల్‌గా రూపొందిన 'దృశ్యం 2' కూడా విజయవంతమైంది. దీంతో ఈ సిరీస్ చిత్రాల కథలు కొరియన్‌లో రీమేక్ చేశారు. అక్కడ కూడా భారీ విజయాన్ని సొంతం చేసుకున్నాయి. ఇప్పుడు హాలీవుడ్‌లో ప్రసిద్ధి చెందిన గల్ఫ్ స్ట్రీమ్ పిక్చర్స్, మరో నిర్మాణ సంస్థతో కలిసి 'దృశ్యం' కథలను హాలీవుడ్ ప్రేక్షకులకు అందించనుంది. ఇండియన్ సినిమా నిర్మాణ సంస్థ పనోరమ స్టూడియోస్ నుంచి ఈ చిత్రాల అంతర్జాతీయ రీమేక్ హక్కులను ఆ సంస్థ సొంతం చేసుకుంది. దీంతో హాలీవుడ్ 'దృశ్యం'లో నటీనటులుగా ఎవరు కనిపించనున్నారన్నది ప్రస్తుతం ఆసక్తిగా మారింది.ముందుగా.. 'దృశ్యం'ని మోహన్‌లాల్, మీనా ప్రధాన పాత్రల్లో దర్శకుడు జీతూ జోసెఫ్ తెరకెక్కించారు. తెలుగులో వెంకటేశ్ హీరోగా శ్రీప్రియ పార్ట్ 1 తెరకెక్కించగా, పార్ట్ 2ను జీతూ జోసెఫ్ తెరకెక్కించారు. హిందీలో అజయ్ దేవ్‌గణ్, శ్రియ ప్రధాన పాత్రల్లో నటించారు. వేర్వేరు దర్శకులు వాటిని రూపొందించారు. తమిళ్ విషయానికొస్తే.. కమల్ హాసన్, గౌతమి ప్రధాన పాత్రల్లో నటించారు. త్వరలోనే మలయాళంలో 'దృశ్యం 3' రానుంది.

## ఎట్టకేలకు సంచలనాల డాక్యు సిరీస్‌కి లైన్ క్లియర్

కొన్నేళ్ల క్రితం షీనా బోరా హత్య కేసు సంచలనమైన సంగతి తెలిసిందే. దీనిపై డాక్యు సిరీస్ కి కోర్టు చిక్కులు వీడిపోవడంతో ఇప్పుడు నెట్ ఫ్లిక్స్ లో విడుదలైంది. కుమార్తె షీనా బోరాను హత్య చేసిన నిందితురాలు ఇంద్రాణి ముఖర్జియాపై నెట్‌ఫ్లిక్స్ డాక్యుమెంట్-సిరీస్‌లో ప్రాసిక్యూషన్ లేదా విచారణకు వ్యతిరేకంగా ఏమీ కనుగొనలేదని బాంబే హైకోర్టు గురువారం తెలిపింది.ఈ కేసులో విచారణ పూర్తయ్యే వరకు సినిమా విడుదలపై స్టే విధించాలని కోరుతూ సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయమూర్తులు రేవతి మోహితే డేరే, మంజుషా దేశ్‌పాండేలతో కూడిన డివిజన్ బెంచ్ కొట్టివేసింది. దీంతో ఆ ప్లాట్‌ఫారమ్ నెట్‌ఫ్లిక్స్‌లో సిరీస్ విడుదలకు మార్గం సుగమమైంది. ఈ సిరీస్‌ను తాము చూశామని, అందులో



విచారణకు లేదా ప్రాసిక్యూషన్‌కు భంగం కలిగించే ఏదీ కనిపించలేదని బెంచ్ పేర్కొంది.'ది ఇంద్రాణి ముఖర్జీ స్టోరీ: ది బరీడ్ ట్రూత్' పేరుతో డాక్యుమెంట్-సిరీస్, 25 ఏళ్ల షానా బోరా అదృశ్యం గురించి వివరిస్తుంది. ఫిబ్రవరి 23న స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లో ప్రీమియర్ లు వేసారు. సంబంధిత సిబిఐ అధికారులు న్యాయవాదుల కోసం సిరీస్‌ను ప్రత్యేక స్క్రీనింగ్ నిర్వహించాలని బెంచ్ గత వారం నెట్‌ఫ్లిక్స్‌ను ఆదేశించింది. గురువారం (ఫిబ్రవరి 29) వరకు సిరీస్‌ను ప్రసారం చేయబోమని నెట్‌ఫ్లిక్స్ తెలిపింది. ఎట్టకేలకు కోర్టు తీర్పుతో ఇది స్ట్రీమింగ్ అవుతోంది.ప్రస్తుతం నడుస్తున్న కేసులపై మీడియా విచారణ, చర్చలు కొత్తేమీ కాదని, వాటికి సెన్సార్ ఉండదని కూడా కోర్టు పేర్కొంది. వార్తాపత్రికలు విశ్లేషణల ద్వారా ప్రజల అభిప్రాయాలు ప్రభావితమవుతాయి. కానీ న్యాయవ్యవస్థ ప్రభావితం కాదు! అని బెంచ్ పేర్కొంది. ఈ సిరీస్‌లో నిందితురాలు ఇంద్రాణి ముఖర్జీ చెప్పిన విషయాలు కూడా ఇప్పటికే పబ్లిక్ డొమైన్‌లో అందుబాటులో ఉన్నాయని కోర్టు పేర్కొంది.మొదట్లో సిబిఐకి నిజమైన భయం ఉందని మేము భావించాము. అందువల్ల మేము సిరీస్‌ని చూడటానికి అనుమతించాము అని హైకోర్టు తెలిపింది. కానీ మేం వీక్షించాము. నిజాయితీగా ప్రాసిక్యూషన్‌కు వ్యతిరేకంగా ఏదీ కనుగొనలేదని కోర్టు జోడించింది. ఈ కేసుపై ఇప్పటికే కొన్ని పుస్తకాలు ప్రచురితమయ్యాయని, రెండు సినిమాలు కూడా తీసినట్లు కోర్టు పేర్కొంది.ఇంద్రాణి ముఖర్జీపై నెట్‌ఫ్లిక్స్ డాక్యుమెంటరీ సిరీస్‌ను ప్రకటించింది. ఈ విషయంలో ఇంద్రాణి మాజీ భర్త, సహ నిందితుడు పీటర్ ముఖర్జీ జోక్యం చేసుకోవడానికి కూడా బెంచ్ నిరాకరించింది. పీటర్ తరపు న్యాయవాది మంజులరావు మాట్లాడుతూ.. ఈ సిరీస్ తనను చెడుగా చూపుతోందని అన్నారు. అయితే అతడు కోరుకుంటే విడిగా దావా వేయవచ్చని కోర్టు పేర్కొంది. ఈ సిరీస్‌కు వ్యతిరేకంగా దాఖలు చేసిన దరఖాస్తును మంగళవారం ప్రత్యేక కోర్టు తిరస్కరించడంతో సీబీఐ హైకోర్టును ఆశ్రయించింది. ట్రయల్ కోర్టులో ఇప్పటివరకు 237 మంది సాక్షులలో 89 మందిని విచారించినట్లు సీబీఐ పేర్కొంది.

## మీ ముఖం తాజాదనంతో మెరిసిపోవడానికి పుదీనాను ఇలా ఉపయోగించండి...

చర్మ సంరక్షణ కోసం పుదీనాను ఉపయోగించడం గురించి మీరు ఎప్పుడైనా ఆలోచించారా? పుదీనా ఆహారంలో మాత్రమే కాకుండా చర్మం మరియు జుట్టు సంరక్షణలో కూడా ఉపయోగించే ఒక అద్భుత పదార్థం. ఇది మీ శరీరం, చర్మం మరియు జుట్టుకు వివిధ ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. పుదీనా జీర్ణక్రియలో సహాయపడుతుంది మరియు ఎసిడిటీని తొలగిస్తుంది. నిర్దిష్ట ఫైటోకెమికల్స్ ఉనికి పుదీనా ఆకుల యొక్క చికిత్సా ప్రయోజనాలకు కారణమవుతుంది. ఈ ఫ్లేవనాయిడ్లు, ఫినాల్స్ మరియు కెరోటినాయిడ్లు సహజంగా లభించే యాంటీఆక్సిడెంట్ సమ్మేళనాలు మీ చర్మానికి అద్భుతాలు చేస్తాయి. జిడ్డు చర్మం ఉన్నవారు మొటిమలు వచ్చే అవకాశం ఉంది. ఈ సమస్యను కూడా ఎఫెక్టివ్ గా తొలగిస్తుంది.



పుదీనా ఆకుల యొక్క శక్తివంతమైన శోథ నిరోధక ప్రభావాలు పొడి, దురద చర్మం మరియు కోతలు, గాయాలు మరియు దోమల కాటులను సమర్థవంతంగా నయం చేస్తాయి.పుదీనా యొక్క ఈ అద్భుతమైన ప్రయోజనాల గురించి ఇప్పుడు మీరు తెలుసుకోబోతున్నారు. మెరిసే చర్మం కోసం దీన్ని ఉపయోగించే కొన్ని అద్భుతమైన మార్గాలు ఇక్కడ ఉన్నాయి. మొటిమలు మరియు మచ్చలను వదిలించుకోవడానికి రోజ్ వాటర్ ఇలా ఉపయోగించండి మొటిమలు మరియు మచ్చలను వదిలించుకోవడానికి రోజ్ వాటర్ ఇలా ఉపయోగించండి పుదీనా మరియు అరటిపండు ఫేస్ ప్యాక్ అరటిపండ్లలో విటమిన్లు, పొటాషియం, అమైనో ఆమ్లాలు, జింక్ మరియు చర్మానికి పోషణ మరియు తేమను అందించే ఇతర పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. అవి డ్యామేజ్‌ని నివారిస్తాయి మరియు మొటిమల మచ్చలను కవర్ చేస్తాయి. ఈ ఫేస్ ప్యాక్‌లో పుదీనా ఉంటుంది. ఇది చర్మం యొక్క ఆరోగ్యాన్ని మరియు స్థితిస్థాపకతను మెరుగుపరుస్తుంది, ఇది మెరుస్తూ ఉంటుంది. ఎలా ఉపయోగించాలి?: పండిన అరటిపండు తొక్క తీసి ముక్కలుగా కోయాలి. వాటికి కొన్ని పుదీనా ఆకులను వేసి మెత్తగా రుబ్బాలి. ఈ ప్యాక్‌ను ముఖానికి అప్లై చేసి 15 నిమిషాల పాటు ఉంచి, చల్లటి నీటితో శుభ్రం చేసుకోండి. పుదీనా టోనర్ మీ ముఖం నిస్తేజంగా మరియు అలసిపోయిన చర్మాన్ని ప్రకాశవంతంగా మార్చేందుకు పుదీనా టోనర్ ఒక పర్ఫెక్ట్ హోం రెమెడీ. ఇది మీ చర్మాన్ని పునరుజ్జీవింపజేసి కాంతివంతం చేస్తుంది. ఎలా ఉపయోగించాలి?: ఒక కప్పు పుదీనా ఆకులను తరిగి పక్కన పెట్టుకుని పుదీనా టోనర్‌ని తయారు చేసుకోవాలి. ఒకటిన్నర కప్పుల నీటిని మరిగించి, తరిగిన పుదీనా ఆకులను వేసి, మూతతో కప్పి, మంటను ఆపివేయండి. నీరు చల్లారిన తర్వాత, దానిని వడకట్టి శుభ్రమైన, పొడి బాటిల్‌లో నిల్వ చేసి టోనర్‌గా ఉపయోగించండి. పుదీనా మరియు ముల్తానీ మిట్టి చర్మానికి అనుకూలమైన పదార్థాలతో సమృద్ధిగా ఉన్న ముల్తానీ మిట్టి వేసవి మరియు వర్షాకాలం వల్ల వచ్చే మొటిమలు మరియు మచ్చలను తగ్గించడంలో ప్రయోజనకరంగా ఉ ంటుంది.

## శ్రీవిష్ణు చిత్ర టైటిల్ స్వాగ్



రొటీన్ సినిమాలకు భిన్నంగా తనకంటూ డిఫరెంట్ కథలను ఎంచుకుంటూ హిట్లు కొట్టే టాలీవుడ్ హీరో శ్రీ విష్ణు తన 40వ పుట్టినరోజు నేడు ఈ సందర్భంగా తన కొత్త సినిమాను అనౌన్స్ చేశాడు . శ్రీ విష్ణు ప్రస్తుతం ఓ భీమ్ బుష్ అంటూ ఓ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా లైన్‌లో ఉండగానే మరో క్రేజీ ప్రాజెక్ట్‌ను అనౌన్స్ చేశాడు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అధినేత టీజీ విశ్వ ప్రసాద్ నిర్మాతగా శ్రీ విష్ణు తన తదుపరి ప్రాజెక్ట్‌ను చేయబోతున్నాడు. తాజాగా ఈ సినిమా టైటిల్‌ను మేకర్స్ అనౌన్స్ చేశారు. ఈ సినిమాకు స్వాగ్ అనే టైటిల్‌ను అనౌన్స్ చేసినట్లు చిత్ర యూనిట్ ప్రకటించారు. ఈ సందర్భంగా టైటిల్ అనౌన్స్మెంట్ గ్లింప్స్ ను రిలీజ్ చేసి బర్త్ డే విషెస్ తెలిపారు. బోరింగ్ కథలకు టాటా చెబుతూ! సరికొత్త పంథాలో అచ్చ తెలుగు సినిమా శ్వాగణిక వంశానికి స్వాగతం అంటూ గ్లింప్స్ ను షేర్ చేశారు. ఈ సినిమా చారిత్రక నేపథ్యం ఉన్న శ్వాగణిక వంశం కథ అని మేకర్స్ అనౌన్స్ చేశారు. కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో రానున్న ఈ సినిమాకు సంబంధించి మరిన్ని వివరాలను త్వరలోనే వెల్లడించనున్నారు. ఇక ఈ సినిమాకు హసిత్ గోలి దర్శకత్వం వహించబోతున్నాడు. వివేక్ సాగర్ సంగీతం అందిస్తుండగా.. వేద రామన్ శంకరన్ సినిమాటోగ్రఫర్ గా వ్యవహరిస్తున్నారు. హీరో శ్రీవిష్ణు, దర్శకుడు హసిత్ గోలి ఫస్ట్ కొలాబరేషన్‌లో వచ్చిన 'రాజ రాజ చోర' చిత్రం నవ్వుల వర్షం కురిపించిన విషయం తెలిసిందే. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై ప్రముఖ నిర్మాత టిజి విశ్వ ప్రసాద్ నిర్మించబోయే కొత్త చిత్రం కోసం మళ్లీ వీరు కలిశారు. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత.

## ధర్మశాలలో నయా 'సర్ డొనాల్డ్ బ్రాడ్‌మాన్'గా జైస్వాల్.. ఆ స్పెషల్ రికార్డ్ చూస్తే దిగ్గజాలకే వణుకు పుట్టాల్సిందే..

ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత యువ బ్యాట్స్‌మెన్ యశస్వి జైస్వాల్ చెలరేగుతున్నాడు. ఎడమచేతి వాటం బ్యాట్స్‌మెన్ ఇప్పటివరకు ఆడిన నాలుగు టెస్టుల్లో 93.57 సగటుతో 655 పరుగులు చేశాడు.ఈ సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. స్వదేశంలో తొలి టెస్టు సిరీస్ ఆడుతున్న 22 ఏళ్ల క్రికెటర్.. ఇప్పటివరకు ఆడిన నాలుగు టెస్టుల్లో ఇప్పటికే ఎన్నో రికార్డులు బద్దలు కొట్టాడు. ఇప్పుడు ఐదో టెస్టులోనూ మరో రికార్డును చేరేందుకు సిద్ధమయ్యాడు. భారత్ వర్సెస్ ఇంగ్లండ్ జట్ల మధ్య ఐదో టెస్టు గురువారం (మార్చి 7) ధర్మశాలలో ప్రారంభం కానుంది.ప్రస్తుతం ఇంగ్లండ్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో జైస్వాల్ 29 పరుగులు చేయగలిగితే, టెస్టు చరిత్రలో అత్యంత వేగంగా 1000 పరుగులు చేసిన భారత బ్యాట్స్‌మెన్‌గా రికార్డులకెక్కనున్నాడు. ప్రస్తుతం, చెతేశ్వర్ పుజారా పేరిట ఈ రికార్డు ఉంది. అతను ఈ మైలురాయిని చేరుకోవడానికి 11 టెస్టు మ్యాచ్‌లు ఆడాడు. అయితే, ఇన్నింగ్స్ పరంగా ఈ రికార్డు వినోద్ కాంబ్లీ పేరిట ఉంది. ఈ మాజీ ఎడమచేతి వాటం బ్యాట్స్‌మన్ 12 మ్యాచ్‌ల్లో 14 ఇన్నింగ్స్‌ల్లో టెస్టుల్లో 1000 పరుగులు పూర్తి చేశాడు.జైస్వాల్ ఎనిమిది టెస్టుల్లో 15 ఇన్నింగ్స్‌ల్లో 971 పరుగులు చేశాడు. లెజెండరీ సర్ డొనాల్డ్ బ్రాడ్‌మాన్ ఏడు మ్యాచ్‌ల్లో 1000 టెస్టు పరుగులు పూర్తి చేశాడు. మిగతా ముగ్గురు బ్యాట్స్‌మెన్ ? ఇంగ్లండ్‌కు చెందిన హెర్బర్ట్ సట్‌క్లిఫ్, ఎవర్టన్ వీక్స్, జార్జ్ హెడ్లీ ఈ ఫీట్ సాధించడానికి తొమ్మిది టెస్టులు ఆడారు. ఐదో టెస్టులో జైస్వాల్ 1000 పరుగుల



మార్క్‌ను చేరుకోగలిగితే, టెస్టుల్లో అత్యంత వేగంగా 1000 పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్‌గా చరిత్రలో సంయుక్తంగా రెండో స్థానంలో నిలుస్తాడు.ఇంకా, జైస్వాల్ భారత్ వర్సెస్ ఇంగ్లండ్ మధ్య టెస్ట్ సిరీస్‌లో 700 లేదా అంతకంటే ఎక్కువ పరుగులు చేసిన చరిత్రలో మొదటి భారతీయ బ్యాట్స్‌మెన్‌గా, ఓవరాల్‌గా మూడవ బ్యాట్స్‌మెన్‌గా అవతరించే అవకాశం ఉంది. ప్రస్తుతం, 1990లో ఇంగ్లండ్‌లో ఆడిన సిరీస్‌లో మొత్తం 752 పరుగులు చేసిన గ్రాహం గూచ్ భారత్-ఇంగ్లండ్ టెస్టు సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. ఈ రికార్డును బద్దలు కొట్టాలంటే జైస్వాల్ 98 పరుగులు చేయాల్సి ఉంది.ఐదో టెస్టుకు టీమిండియా: రోహిత్ శర్మ (కెప్టెన్), జస్ప్రీత్ బుమ్రా (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, రజత్ పాటిదార్, సర్ఫరాజ్ ఖాన్, ధృవ్ జురెల్ (వికెట్ కీపర్), కేఎస్ భరత్ (వికెట్ కీపర్), దేవదత్ పడిక్కల్, ఆర్ అశ్విన్ , రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, ముఖేష్ కుమార్, ఆకాష్ దీప్.

## వరుసగా మూడు టెస్టుల్లో విఫలం.. అయినా పాటిదార్‌ను ఆడించాల్సిందే అంటున్న మిస్టర్ 360

ఇంగ్లండ్‌తో వైజాగ్ వేదికగా జరిగిన రెండో టెస్టులో ఎంట్రీ ఇచ్చి ఆ మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో కాస్త చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఆడిన టీమిండియా మిడిలార్డర్ బ్యాటర్ రజత్ పాటిదార్ ఆ తర్వాత వరుసగా ఐదు ఇన్నింగ్స్‌లలో డబుల్ డిజిట్ చేరడానికి నానా తంటాలు పడుతున్నాడు. దేశవాళీ క్రికెట్‌తో పాటు భారత్ 'ఏ'కు ఆడిన క్రమంలో టన్నుల కొద్దీ పరగులు చేసి సెలక్టర్ల దృష్టిలో పడిన పాటిదార్.. జాతీయ జట్టులో మాత్రం ఆ మ్యాజిక్‌ను రిపీట్ చేయలేకపోతున్నాడు. వరుస వైఫల్యాలతో మూడు టెస్టులలో 63 పరుగులే చేసిన పాటిదార్‌ను ధర్మశాల టెస్టులో పక్కనబెట్టి దేవ్‌దత్ పడిక్కల్‌కు ఛాన్స్ ఇవ్వనున్నట్టు వార్తలు వస్తున్న నేపథ్యంలో దక్షిణాఫ్రికా దిగ్గజం ఏబీ డివిలియర్స్.. పాటిదార్‌కు మద్దతుగా నిలిచాడు.డివిలియర్స్ తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా స్పందిస్తూ? 'రజత్ పాటిదార్ ఈ సిరీస్ (ఇంగ్లండ్)లో లైఫ్ టైమ్ గుర్తుంచుకునే ఇన్నింగ్స్‌లు ఆడలేదు. కానీ ప్రస్తుతం భారత జట్టులో ఉన్న మంచి విషయం ఏంటంటే కొన్నిసార్లు మనం బాగా ఆడకున్నా ఫలితాలు జట్టుకు అనుకూలంగా వస్తున్నప్పుడు టీమ్‌లో కొనసాగొచ్చు.

## ముదురుతున్నఎండలు,తస్మాత్ జాగ్రత్త



శ్రీ ప్రస్థానం న్యూస్ పెబ్బేరు: దిన దినానికి ఎండలు ముదురుతున్నవి కాబట్టి ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి. పిల్లలు,వయసు మళ్ళిన వారు అనారోగ్యంతో బాధపడుతున్నవారు, ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు పాటించాలి.వాటి జాగ్రత్తలు మట్టి కుండలో నీళ్లు తాగడం రాగి ఇత్తడి కంచు వాటిలో నీళ్లు తాగడం అలవాటు చూసుకోవాలి. రాయి అంబలి ప్రతిరోజు తాగడం వలన శరీరానికి ఎంతోఉపశమనం కలుగుతుంది. కరపుచ్చా పండ్లు (వాటర్ మిలన్) ఆరంజ్, నిమ్మరసం, దానిమ్మద్రాక్ష పళ్ళు, జామ,కొబ్బరి నీళ్ళు,మజ్జిగ,కూల్,మనం తినే పండ్ల వల్ల దోసకాయ బీరకాయ పాలకూర, బచ్చలి కూర,చలువ చేసే ప్రతి ఆకు కూర, కాయగూరలు గాని వాడవచ్చు, కూరగాయల వల్ల బాడీ చల్లబడడం జరుగుతుంది.ఫ్రిడ్జ్ నీళ్లకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది అదేవిధంగా ఎండాకాలంలో దోమ కాటు, వడదెబ్బ వలన జనం అప్రమత్తంగా ఉండాలి. అలాగేకరోనా వచ్చే అవకాశాలు కూడా ఉన్నాయి. కనుక మాస్కులు,వాడుతూసామాజిక, దూరాన్ని పాటించాలి. ( మనఆరోగ్యం మన చేతుల్లోనే)

## టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదేశాల మేరకు చలో మేడిగడ్డ..



శ్రీ ప్రస్థానం మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చలో మేడిగడ్డ కార్యక్రమంలో భాగంగా మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో. మల్కాజిగిరి నుండి పెద్ద వందల సంఖ్యలో బయలుదేరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు ఉద్యమకారులు సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున బయలుదేరారు.

## సైబరాబాద్ ఎస్ ఓ టి ఎఎ టీమ్ రెండు చోట్ల దాడి చేసి 1.4 కేజీ గంజాయి స్వాధీనం..




శ్రీ ప్రస్థానం గులాపూర్ నియోజకవర్గం ప్రతినిధి : సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో గాజులరామారం లోని కైసర్ నగర్ బ్రిజేష్ కుమార్ పాండే అనే వ్యక్తి నుండి 650 గ్రాముల అమ్మకానికి సిద్ధంగా ఉన్న గంజాయి పాకెట్స్ ఎస్ ఓ టి బాలానగర్ టీమ్ స్వాధీనం చేసుకోవడం జరిగింది. సూరారం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.కచ్చితమైన సమాచారం మేరకు ఎస్ ఓ టి మేడ్చల్ టీమ్ కే బి హెచ్ బి పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీ వేదా హాస్టల్ లో ఉంటున్న నందిగామ సాయి తేజ (పాత నేరస్థుడు) మరియు కొత్తపల్లి నాగ శ్రీనివాస్ అనే ఇద్దరు యువకులను పట్టుకుని వారు ఉంట్టున్న రూం నంబర్ 301 నుండి అమ్మకానికి సిందం చేసిన 750 గ్రాముల గంజాయి నీ స్వాధీనం చేసుకోవడం జరిగింది. కే బి హెచ్ బి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.




## అంగన్వాడి కేంద్రాలు ప్రతి నెల పోషకాహారం పై ప్రోగ్రాం చేయాలి

### --గ్రామ, టౌను,కమిటీలు పాల్గొనాలి

శ్రీ ప్రస్థానం న్యూస్ పెబ్బేరు:పెబ్బేరు టౌను మరియు మండల పరిధిలో గల అంగన్వాడికేంద్రాలలోశుక్రవారం అంగన్వాడి స్థాయి పర్యవేక్షణ మరియు సహాయక కమిటీ,ఏ,ఎల్,ఎం, ఎస్, సి కమి టీ ఆధ్వర్యంలో ప్రతి నెల,1-తారీఖున ఈ ప్రోగ్రాం ప్రభుత్వ ఆదేశాల మేరకనిర్వహించాలని చర్చించడం జరిగింది. ఈవెంట్స్ శ్రీమంతాలు,అన్న ప్రసన్న, అక్షరాభ్యాసం,పోషకాహార లోపం, గురించి పలు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ లక్ష్మమ్మ సెక్రటరీ సూపర్వైజర్ లక్ష్మీదేవి అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్లు స్పెషల్ ఆఫీసర్లు అదేవిధంగా గర్భవతులు బాలింతల చిన్నపిల్లలు గ్రామస్తులు, టౌన్ లో ఉన్న అధికారులు పాల్గొన్నారు



## మోతులకుంట చెరువుపై అధికారుల నిర్లక్ష్యం ఎందుకు..?





శ్రీ ప్రస్థానం మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి : అల్వాల్ 133 మచ్చ బొల్లారం లోని మోతులకుంట చెరువు నిండా గుర్రపు డెక్క విస్తరించింది. గుర్రపు డెక్క తొలగిస్తామని జిహెచ్ఎంసి అధికారులు చెప్తున్నా పనులు అంతంతమాత్రాన జరుగుతున్నాయి. చెరువులను పరిశుభ్రంగా తీర్చిదిద్దుతామని చెప్పిన ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదు. చెరువు చుట్టూ ఉన్న పరిసరాలు కాలనీలలో దుర్గంధంగా మారడంతో పాటు దోమల వలన చుట్టుపక్కల ఉన్న కాలనీ వాసులు విష జ్వరాలు మలేరియా డెంగ్యూ క్రిమికీటకాలకు నిలయంగా మారాయి.అధికారులకు తెలిసిన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు అంటున్నారు. చెరువు దగ్గర లో స్మశాన వాటిక మరియు డంపింగ్ యార్డ్ ఉ ఒడడంతో వ్యర్థ పదార్థాలు పనికిరాని వస్తువులు డీమాలేషన్ అయినా మట్టి కుప్పలని చెరువు ప్రక్కన నింపుతున్నారు. దీంతో చుట్టుపక్కల ఉన్న కాలనీవాసులు ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఇప్పటికైనా తక్షణమే గుర్రపు డెక్క తొలగించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## టీ.ఎస్.ఎస్.పి.డి.సి.ఎల్. నేటి నుంచి సున్నా కరెంట్ బిల్లులు....

### కొత్త బిల్లింగ్ యంత్రాలు.. సాఫ్ట్‌వేర్‌లో మార్పులు

మెదక్ (శ్రీ ప్రస్థానం ప్రతినిధి):-తెలంగాణ రాష్ట్రం కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం లో ఆరు గ్యారెంటీలలో గృహ జ్యోతి పథకం కింద విద్యుత్ ఉచిత సున్నా కరెంట్ బిల్లులకు రంగం సిద్ధమైంది. విద్యుత్తు బిల్లులతో ఆహార భద్రత(రేషన్) కార్డు అనుసంధానమైన వినియోగదారులకు గృహజ్యోతి వర్తించనుంది. 200 యూనిట్లలోపు విద్యుత్తు వాడకం ఉన్న అందరికీ ఈ నెల సున్నా బిల్లు రానుంది. ఈ మేరకు బిల్లింగ్ సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేశారు. అందుకోసం కొత్త బిల్లింగ్ యంత్రాలు కొనుగోలు చేశారు. వీటి పనితీరును ఇప్పటికే పరిశీలించినట్లు అధికారులు తెలిపారు. టెస్టింగ్ కోసం సున్నా బిల్లులు జారీ చేసి చూశారు. అంత సక్రమంగా ఉన్నట్లు ఇంజినీర్లు నిర్ధారించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మార్చి 1 శుక్రవారం నుంచి ఈ ప్రక్రియ అన్ని సెక్షన్లలో ప్రారంభించాలని సీఎండీ ఆదేశించారు. గురువారం అర్ధరాత్రి వరకైనా సరే ఫిబ్రవరి నెల ఖాతాలను ముగించి.. మార్చి వివరాలను బిల్లింగ్ యంత్రాల్లో లోడ్ చేయాలని ఆదేశించారు.నగరంలోని తొమ్మిది సర్కిళ్ల పరిధిలో 48.06 లక్షల గృహ విద్యుత్తు కనెక్షన్లు ఉన్నాయి. ప్రజాపాలనలో జీహెచ్ఎంసీ, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో కలిపి గృహజ్యోతికి 19.85 లక్షల మంది దరఖాస్తు చేశారు. ప్రభుత్వం ఆహార భద్రత కార్డు ఉన్నవారికే 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అని ప్రకటించడంతో.. ఇప్పటివరకు 11 లక్షల మందే ఈ పథకానికి అర్హులుగా తేలారు.అర్హత ఉండి సున్నా బిల్లు రాకపోతే..మున్సిపల్, మండల కార్యాలయాల్లో తిరిగి దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం సూచించింది. ఆహార భద్రత కార్డు, దీనికి లింక్ చేసిన ఆధార్, గృహ విద్యుత్తు కనెక్షన్ల నంబర్‌ను దరఖాస్తుతోపాటు సమర్పించాలి. వీటిని విద్యుత్తు సిబ్బంది పరిశీలించి అర్హుల జాబితాలో చేరుస్తారు. తర్వాతి నెల నుంచి సున్నా బిల్లు వస్తుంది. అవసరమైతే సవరించిన బిల్లు జారీచేస్తారు. వీరు బిల్లు కట్టలేదని ఎలాంటి బలవంతపు చర్యలు ఉండవని కూడా సర్కారు ప్రకటించింది..ప్రతి నెలా ఇచ్చిన మాదిరే మీటర్ రీడర్, సిబ్బంది వినియోగదారుడు ఇంటికి వచ్చి రీడింగ్ నమోదు చేస్తారు. మొత్తం వాడిన యూనిట్లు, అందుకయ్యే ఛార్జీ, సేవా రుసుములు, విద్యుత్తు సుంకం వంటి వివరాలన్ని ఎప్పటిలాగే నమోదు చేస్తారు. 200 యూనిట్లలోపు అయితే గృహజ్యోతి సబ్సిడీ ఎంత అనేది ఉంటుంది. ఆ తర్వాత నికర బిల్లు దగ్గర సున్నా చూపిస్తుంది..



## ఆరు గ్యారెంటీల అమలులోప్రభుత్వంముందడుగు

### అందులో భాగంగనే గృహజ్యోతి పథకానికి శ్రీకారం

అచ్చంపేట, మార్చ్ 02, శ్రీ ప్రస్థానం రూరల్,:కరెంట్ భారం ఇక చెల్లుబాటు పేదవారి ఇంట ఆనందాల హరివిల్లునాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని రాజీవ్ నగర్ కాలనీలో శుక్ర వారం రోజు విద్యుత్ అదికారి ఏ ఏ ఈ ఆంజనేయులు,సిబ్బంది, అధికారులతో ప్రారంభించారు.ఒక పేదఇంటియజమానురాలయిన శహనాజ్ బేగం కు ఉచిత విద్యుత్ బిల్లును అందజేస్తూ ఎమ్మెల్యేడా.చిక్కుడువంశీకృష్ణమాట్లాడుతూరాష్ట్రం లో నూతనంగా కొలువుతీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ ల హామీలు అమలు చేయటం లో ప్రభుత్వం మాట మార్చదు మడమ తిప్పకుండా,ప్రజలందరి సంక్షేమం కొరకే పనిచేసే,ప్రభుత్వానికి సహృదయం తో అధికార భాగ్యాన్ని కలిగించారు.అందులోభాగంగా నే గృహజ్యోతి పథకం కింద విద్యుత్ 200 యూనిట్లు వరకు ఉచితంగా జీరోబిల్లు ఇస్తారని అన్నారు. పై గృహ జ్యోతి పేరుతో ఉ ఒటుందనీతెలిపారు.గృహజ్యోతి పథకం కింద రేషన్ కార్డు ఉన్నవారికి నెలకు 200 యూనిట్ల ఉ చిత కరెంటు, మహాలక్ష్మి పథకం కింద రూ.500కే గ్యాస్,సిలిండర్, ను హా మీలను గత నెల 27న చేవెళ్ల సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించా రనీ తెలిపారు. అభివృద్ధి లో భాగంగా నల్లమలకు పెద్ద పీట వేశారని, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా భూత్ పూర్ నుండి మద్ది మడుగు వరకూ, నల్గొండ జిల్లా దేవరకొండ నుండి లింగాల, కొల్లాపూర్, ల మీదుగా అంతర్రాష్ట్ర రహదారులు మంజురయినట్లు ఆయనతెలిపారు.వచ్చే నెలలో లోక్ సభ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చేలోగా పేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పథకాన్ని కూడాప్రారంభించాలనే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నేతలు హరిష్చంద్ర, కట్టా గోపాల్ రెడ్డి, ఐ ఎన్ టి యూ సి జిల్లా అధ్యక్షులు ఎం డి మహబూబ్ ఆలీ, న్యాయవాది రాజేందర్, మాజీ ఎం పి పి ఎం.రామనాథం,కాలనీ వాసులు, లబ్దిదారులు,స్థానిక నాయకులు, కౌన్సిలర్లు, ఆకుల లావణ్య వెంకటేష్ పార్టీనేతలుప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ధరణి సమస్యలకు పరిష్కారం...

వరంగల్, మార్చి 1, ధరణి పోర్టల్ లోని సమస్యలపై కాంగ్రెస్ సర్కార్ ఫోకస్ పెట్టిన సంగతి తెలిసిందే. సమస్యల పరిష్కారంతో పాటు తీసుకోవాల్సిన చర్యలపై ఓ కమిటీని కూడా నియమించింది. గత కొద్దిరోజులుగా ఈ కమిటీ ధరణి పోర్టల్ పై సమీక్ష చేస్తోంది. క్షేత్రస్థాయిలో కూడా పర్యటిస్తూ పలు సమస్యలను తెలుసుకునే పని చేస్తోంది. ఇటీవలే ప్రభుత్వానికి మధ్యంతర నివేదికను కూడా సమర్పించింది. ఈ నేపథ్యంలో తెలంగాణ సర్కార్ గురువారం కీలక నిర్ణయం తీసుకుంది.ధరణి పోర్టల్ మార్గదర్శకాలను విడుదల చేసింది. సమస్యల పరిష్కారానికి తహసీల్దార్లు, ఆర్డీవోలు, జిల్లా స్థాయి అధికారులు, సీసీఎల్ఏలకు అధికారాలను బదలాయింపు చేసింది. ఏ స్థాయి అధికారికి ఎలాంటి అధికారాలు ఉంటాయో మార్గదర్శకాల్లో వెల్లడించింది. ప్రభుత్వం మార్గదర్శకాల ఫలితంగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులకు మోక్షం కలిగే అవకాశం ఉంది.వారం రోజుల పాటు ధరణి సమస్యలు పరిష్కారానికి రాష్ట్రవ్యాప్తంగా సదస్సులు నిర్వహించనుంది తెలంగాణ ప్రభుత్వం. తహసీల్దార్, ఆర్డీవో, అడిషనల్ కలెక్టర్ల, కలెక్టర్ల సమక్షంలో కమిటీలు ఏర్పాటు కానున్నాయి. కరెక్షన్ చేసిన అప్లికేషన్ల వివరాలను ఎలక్ట్రానిక్స్ రికార్డ్స్ లో భద్రపరచనున్నారు. ఆధార్ నెంబర్ మిస్ మ్యాచ్, రైతుల పేర్లు తప్పుగా ప్రచురించబడి ఆగిపోయిన అప్లికేషన్స్, ఫోటో మిస్ మ్యాచ్ వంటి పెండింగ్ అప్లికేషన్లను సత్వరమే పరిష్కరించనున్నారు. అసైన్డ్ ల్యాండ్ ల సమస్యల వివరాలను కూడా సేకరించనున్నారు. ఈ మొత్తం ప్రక్రియను సీసీఎల్ఏ పర్యవేక్షిస్తుందని ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాల్లో పేర్కొంది.మండల ఆఫీసులో తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లతో కలిపి టీంలు ఏర్పాటు చేయాలని మార్గదర్శకాల్లో పేర్కొంది ప్రభుత్వం. పెండింగ్ అప్లికేషన్లను మోజుల వైస్ విభజించాలని సూచించింది. అభ్యర్థుల ఫోన్ నెంబర్ల ద్వారా వాట్సాప్ ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం వెంటనే చేరవేయాలి అని వివరించింది. పెండింగ్ దరఖాస్తులను మార్చి ఒకటి నుంచి 9వ తేదీలోగానే క్లియర్ చేయాలని స్పష్టం చేసింది.భూరికార్డుల నిర్వహణకు గత ప్రభుత్వం ఈ ధరణి పోర్టల్ ను తీసుకొచ్చింది. ఈ పోర్టల్ నిర్వహణ సర్వ అధికారాలను కూడా కలెక్టర్లకే కట్టబెట్టింది. ఫలితంగా చాలా దరఖాస్తులు పెండింగ్ లోనే ఉండిపోయాయి. దీని ద్వారా చాలా మంది భూహక్కుదారులు? తీవ్రంగా ఇబ్బంది పడాల్సి వచ్చింది. ఈ అంశాలను ఎన్నికల హామీలో ప్రధానంగా ప్రస్తావించింది కాంగ్రెస్. తాము అధికారంలోకి వస్తే ధరణి పోర్టల్ ను కూడా రద్దు చేసి భూమాతగా మారుస్తామని ప్రకటించింది.ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటంతో ధరణి పోర్టల్ సమస్యలపై దృష్టి పెట్టింది. పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయాలని భావిస్తోంది. ఇప్పటికే ఏర్పాటైనా కమిటీ నుంచి మధ్యంతర నివేదికను తీసుకున్న సర్కార్?. తక్షణమే చేయావల్సిన మార్పులపై ఫోకస్ పెట్టింది. అందులో భాగంగానే? తాజాగా మార్గదర్శకాలను విడుదల చేసింది. చిన్న చిన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని చూస్తోంది.ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ కన్వీనర్‌గా భూ పరిపాలన ప్రధాన కమిషనర్ నవీన్ మిత్తల్ వ్యవహరిస్తున్నారు.

## మహాత్మ జ్యోతిబాపూలే బాలికల గురుకులం ను ఆకస్మిక తనిఖీ చేసిన శాసనసభ్యులు

నిజాంపేట్ మార్చి 02( శ్రీ ప్రస్థానం ప్రతినిధి):-నారాయణఖేడ్ నియోజకవర్గంలో నిజాంపేట్ మండలంలోని బాచేపల్లి గ్రామంలో పలు సిసి రోడ్లు జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల ప్రహరి గోడ శంకుస్థాపన చేసి తిరిగి వెళ్లే క్రమంలో బాచేపల్లిలోనిమహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో ఆకస్మిక తనిఖీ చేసి పిల్లలకు సరైన ఆహార పదార్థాలు అందించాలని పేరెంట్స్ మీటింగ్ పెట్టి పిల్లల బాగోగులు తెలుసుకోవాలని హెచ్చరించారుపిల్లల పేరెంట్స్ తో మర్యాదగా మాట్లాడాలని సరియైన వాటర్ ఫిల్టర్లు ఏర్పాటు చేసి సరియైన నీరు అందించాలని గురుకులం నుంచి వచ్చే డ్రైనేజీ దుర్వాసన వాసన వస్తుందని స్థానికులు తెలిపినారు ఆంగ్లము మరియు సాంఘిక శాస్త్రానికి సంబంధించిన సిబ్బంది తక్కువగా ఉన్నారని గురుకులం సిబ్బంది తెలియపరిచారు దానికి శాసనసభ్యులు సంజీవరెడ్డి స్పందించి తగు ఏర్పాటు చేస్తామని తెలిపినారు పిల్లల మరియు తల్లిదండ్రుల ను ఇబ్బందుల పాలు చేస్తూ గురుకులం ప్రధాన ఉపాధ్యాయురాలు ఇష్టానుసారంగా అమర్యాదగా ప్రవర్తిస్తూ ఉంటే పిల్లల టీసీలు తీసుకొని గురుకులంలో జరిగే వెళ్లిన విద్యార్థులు సైతం బాధపడుతున్నారు. ప్రతి తప్పును ప్రశ్నించిన తల్లిదండ్రులపై ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేస్తున్న ప్రిన్సిపల్ మేడం కి ప్రజలతో మర్యాదగా నడుచుకోవాలని శాసనసభ్యులు గురుకులం ప్రధానోపాధ్యాయురాలికి సూచించారు.

## మండలంలో అన్ని కార్యాలయాల నిర్మాణం చేపడతాం....



నారాయణఖేడ్ (శ్రీ ప్రస్థానం ప్రతినిధి):-నారాయణఖేడ్ నియోజకవర్గం మండలాలలో మండలం ఏర్పాటు చేసినప్పటి నుంచి అద్దె భవనంలోనే ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయని మండలంలోని అన్ని కార్యాలయాలను భవన నిర్మాణం చేస్తామని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు శుక్రవారం నాగలగిద్ద మండలం సర్వసభ్య సమావేశం ఎంపీపీ మోతిబాయి రాథోడ్ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ...... మండలంలో ముఖ్యంగా తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు ఉపాధ్యాయులు విధులు సమర్థవంతంగా నిర్వహించకుండా భూ వ్యాపారం చేస్తున్నారన్నారు మన ఊరు మనబడి కింద వచ్చిన నిధులను పనులు చేయకుండా ప్రజాప్రతినిధులతో ప్రధానోపాధ్యాయులు కుమ్మక్కై విధులను పక్కదారి పట్టించారన్నారు.అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి అభివృద్ధికి కృషి చేయాలన్నారు ఏదైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని అన్నారు ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను తూచా తప్పకుండా అమలు చేస్తుందని తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి రూ. 500 కే గ్యాస్ సిలిండర్ , 200 యూనిట్లకు ఉచిత విద్యుత్ ఈరోజు నుంచి అమలు జరుగుతుందన్నారు. ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లో తీసుకెళ్లాలన్నారు అన్ని వర్గాల వారికి పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అన్నారు. ఎలక్షన్ రోజే పార్టీలు ఆ తర్వాత అందరం కలిసి మెలిసిగా అభివృద్ధికి సహకరించాలన్నారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రాజు రాథోడ్, వైస్ ఎంపీపీ పాండరీ యాదవ్, ఎంపీడీవో రాజశేఖర్, తాసిల్దార్ షాబానా,ఎస్సై శిధిరాములు, వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## పవర్ పాయింట్ ప్రజెంటేషన్ టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదేశాల మేరకు చలో మేడిగడ్డ

### చామకూర మల్లారెడ్డిమేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యులు

మేడ్చల్ జిల్లా శ్రీ ప్రస్థానం జిల్లా ప్రతినిధి : కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొడుతూ బిఆర్ఎస్ పార్టీ తలపెట్టిన చలో మేడిగడ్డ వెళ్లి కాళేశ్వరం ప్రాజెక్టు మీద నిర్మించిన మేడిగడ్డ ప్రాజెక్టు గేట్లను బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులతో కలిసి పరిశీలించడం జరిగింది. అనంతరం అన్నారం బ్యారేజ్ లో ఏర్పాటు చేసిన (పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ) సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రులు,ఎంపీలు,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు, రాష్ట్ర నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PERUMALLA CHENNAKESHAVULU PRINTED AT UTTEJETHA PRINTERS,H. NO: 46/801BHUDHAWARPETA, KURNOOL DIST,-518001, ANDHRA PRADESH, INDIA . PUBLISHED AT. H.NO 43/217A, NR PETA, KURNOOL DIST, ANDHRA PRADESH, INDIA. EDITOR PERUMALLA CHENNAKESHAVULU RNI NO: APTEL 2020/80757